# December - 2022

epaper.eenadu.net

Main Edition | TIRUPATI | SUN M

తాజా ...లు • Hyderabad: వేడుకల్లో దు

adpushup Report this ad

**ప్రశ్న-జవాబు**

రేణిగుంట, న్యూస్‌టుడే: రైతులు అడిగిన ప్రశ్నలకు రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు సమాధానం.

**ప్రశ్న: వేరుశనగ పంటకు వేయాల్సిన ఎరువుల మోతాదు తెలియజేయండి?**

– రమేష్, రైతు, వడమాలపేట

**జవాబు:** 4 నుంచి 5 టన్నుల పశువుల ఎరువును దుక్కిలో, 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్ రూపంలో, పొటాషియం 33 కిలోలు ఆఖరి దుక్కిలో వేసుకోవాలి. ఎకరానికి 18 కిలోల యూరియాను విత్తే సమయంలో మరియు 9 కిలోల యూరియాను 30 రోజుల తర్వాత అంటే పూత దశలో వేసుకోవాలి. ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్‌ను ఆఖరి దుక్కిలో వేయాలి.

– డాక్టర్ శ్రీనివాసులు, ప్రధాన శాస్త్రవేత్త, రాస్ కేవీకే

సాక్షి

## పోషకాహార తోటల పెంపకంపై శిక్షణ



మాట్లాడుతున్న సూపర్‌వైజర్ శకుంతల

వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు సోమవారం రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, గృహ విజ్ఞాన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పోషకాహార తోటల పెంపకంపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శకుంతల మాట్లాడుతూ తోట కూరల సాగుపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పోషకాహారం, విటమిన్లు సమృద్ధిగా ఉంటే ఆకుకూరల సాగు పట్ల చైతన్యం ఉండాలన్నారు. భవిష్యత్తులో పిల్లల ఆరోగ్యంపై ఎలాంటి లోపాలు రాకుండా ఉండాలంటే పోషకాహారం ఇవ్వాలన్నారు. పోషకాహార లోపంతో అనేక రుగ్మతలు చుట్టుముడుతాయన్నారు. శాస్త్రవేత్త శ్రీలత, అంగన్‌వాడీ కార్యకర్తలు 8:46 AM

epaper.sakshi.com

సాక్షి

## ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

పిచ్చాటూరు: ప్రకృతి వ్యవసాయమే భూమికి, మానవాళికి ఆరోగ్యకరమని వ్యవసాయాధికారి సంజీవ రెడ్డి అన్నారు. శుక్రవారం వెంగళత్తూరు రైతు భరోసా కేంద్రంలో రైతులకు శిక్షణ కేంద్ర వ్యవసాయాధికారులు సరళ, శ్రీనివాసులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎన్. శ్రీనివాసులు, దివ్య, రామకుమార్ ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం, భూసార పరీక్ష ప్రాముఖ్యత, సమగ్ర పోషక యాజమాన్యం, నేల, నీటి సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. శ్రీనివాసులు మాట్లాడుతూ, రసాయనిక ఎరువుల వాడకం వల్ల భూమి సారవంతాన్ని కోల్పోవడంతో క్రమేణా చౌడు భూమిగా మారుతుందన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపితే ఆరోగ్యకరమైన వ్యవసాయ ఉత్పత్తులు పొందవచ్చన్నారు. పచ్చిరొట్ట విత్తనాలు, సేంద్రియ ఎరువుల వాడకం వల్ల సూక్ష్మ జీవుల సంఖ్య పెరిగి భూమి సారవంతమవుతుందన్నారు. వేప కషాయం, ఘన, జీవామృతం తయారీపై రైతులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం రైతులకు భూసార పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అన్నాదురై, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



రైతులకు భూసార పత్రాలను పంపిణీ చేస్తున్న ఏఓ సంజీవ రెడ్డి, కేవీకే శాస్త్రవేత్తలు

## ప్రకృతి వ్యవసాయం ద్వారా నేలల ఆరోగ్యాన్ని కాపాడండి

• ప్రపంచ నేలల దినోత్సవ వేడుకలలో డా౹౹ఎస్ శ్రీనివాసులు



మాట్లాడుతున్న సీనియర్ శాస్త్రవేత్త డా.ఎస్.శ్రీనివాసులు

సాక్షి

## ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది







epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

## పెసరలో సస్యరక్షణపై రైతులకు శిక్షణ



నింద్ర, డిసెంబరు 26 : జాతీయ ఆహార భద్రతా పథకంలో భాగంగా తిరుపతి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం నింద్ర మండలం అత్తూరు, అగరంపేట గ్రామాల్లో పెసర రైతులకు సస్యరక్షణ పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు పెసరలో ప్రధాన సమస్య పల్లాకు తెగులును తట్టుకునేందుకు పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. ఆకు ముడత పురుగు, ఆకు మచ్చ తెగులు, తెల్లబూజు నివారణ గురించి అవగాహన కల్పించారు. విత్తనశుద్ధి, భూసార పరీక్ష ఆధారిత ఎరువుల వినియోగం, సమగ్ర సస్యరక్షణ సొంత విత్తన వినియోగం గురించి విశదీకరించారు. అనంతరం రైతులకు పసుపు, జిగురు అట్టలు, పురుగు మందులు పంపిణీ చేశారు. శాస్త్రవేత్తలు దివ్య, రామకుమార్, అనూష పాల్గొన్నారు.

